సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలి

- మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి
- అధికారులతో సమీక్ష

మల్కాజిగిరి, జూన్ 14: ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో ఇన్‌చార్జి డీసీ మల్లారెడ్డితో కలిసి ప్రజల సమస్యలపై ఎమ్మెల్యే సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని అన్ని డివిజన్లలో సీసీ, బీటీ రోడ్లు, బాక్స్‌డ్రైన్లు, సాధారణ డ్రైనేజీ పనులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే ప్రారంభించాలని అన్నారు. నల్లా కనెక్షన్లను మంజూరు చేసి నీటి సరఫరాను మెరుగు పర్చాలని సంబంధిత అధికారులకు సూచించారు. వరద ముంపు నివారణకు చర్యలు తీసుకోవాలని, చెరువుల్లో గుర్రపు చెక్కను తొలగించి, చెరువులు కబ్జా కాకుండా కాపాడాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చిన అన్ని ఫిర్యాదులపై తక్షణమే చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. సమావేశంలో ఏఎంసీ నర్సింహారెడ్డి, ఈఈ శ్రీకాంతి, డీఈలు రంజిత్‌రెడ్డి, కార్తిక్, సూపరింటెండెంట్లు స్వామి, నారాయణ, కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్‌రెడ్డి, సబితా కిశోర్, నాయకులు అనిల్‌కిశోర్, ఢిల్లీ పరమేశ్, మల్లేశ్‌గౌడ్, డోలి రమేశ్, పవన్, శోభన్, లక్ష్మణ్‌యాదవ్, వెంకటేశ్‌యాదవ్, గిరి, అరుణ్, దేవేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో ఇన్‌చార్జి డీసీ మల్లారెడ్డితో సమస్యలపై చర్చిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి



తుర్కపల్లి రైల్వే క్రాసింగ్ వద్ద ఆర్‌యూబీ నిర్మాణానికి రైల్వే అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

రైల్వే క్రాసింగ్‌ల వద్ద ఆర్‌యూబీలు నిర్మిస్తాం.. : ఎమ్మెల్యే

ప్రజలకు ఇబ్బంది కల్గకకుండా రైల్వే లెవల్ క్రాసింగ్‌ల వద్ద ఆర్‌యూబీలను నిర్మిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం అల్వాల్ సర్కిల్ తుర్కపల్లి రైల్వే లెవల్ క్రాసింగ్ వద్ద ఆర్‌యూబీ నిర్మాణానికి రైల్వే అధికారులతో కలిసి ఎమ్మెల్యే స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలకు రైల్వే చక్రబంధం నుంచి విముక్తి కల్పించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో రైల్వే డీఎం జగదీశ్, ఏడీఎం రవిప్రకాశ్, ప్రాజెక్ట్ ఆఫీసర్ వరుణ్, తాసీల్దార్ విజయ్‌కుమార్, టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్ శ్రవణ్, కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిధులను పాఠశాలల మరమ్మతులకు ఉపయోగించాలి

ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ఇందిరాలక్ష్మీనారాయణ

కీసర, జూన్ 14; ప్రభుత్వం నుంచి మంజూరైన రూ. 9 లక్షల గ్రాంటును ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీలకు మాత్రమే ఉపయోగించాలని కీసర ఎంపీపీ మల్లారపు ఇందిరాలక్ష్మీ నారాయణ తెలిపారు. కీసర మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ అధికారులు, ఎంపీటీసీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇటీవల కీసర మండలానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక గ్రాంట్ కింద ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీలు, తాగునీటి పైపులైన్ మరమ్మతులకు రూ. 9 లక్షలను మంజూరు చేసింది. ఆయా నిధుల ఖర్చు విషయమై సమావేశంలో చర్చించారు. సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ బెస్త వెంకటేశ్, వైస్ ఎంపీపీ సత్తిరెడ్డి, ఎంపీడీవో గ్యామా, మండల కోఆప్షన్ సభ్యులు బషారత్ ఆలీ, ఎంపీటీసీలు వెంకట్‌రెడ్డి, నారాయణశర్మ, వెంకటేశ్, ప్రమీలరెడ్డి, కిరణ్‌జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

సంతాపం

మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 14 : దమ్మాయిగూడ మున్సిపాలిటీ బండ్ల గూడలోని థామస్ బిలివర్స్ ఈస్టన్ చర్చిలో శుక్రవారం నిర్వహించిన యోహాన్ సంతాప సభలో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొన్నారు. యోహన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వసుపతి ప్రణీతశ్రీకాంత్ గౌడ్, కౌన్సిలర్లు నానునాయక్, సురేఖ, కోఆప్షన్ సభ్యురాలు రజినీ, నాయకులు తిరుపతిరెడ్డి, రాములు,భాస్కర్ గౌడ్, అనిల్, పాండు పాల్గొన్నారు.

‘సంస్కృతి’లో సౌకర్యాలు కల్పించాలని మంత్రికి వినతి

ఘట్‌కేసర్,జూన్,14 : పోచారం మున్సిపాలిటీ పరిధి సంస్కృతి టౌన్‌షిప్‌లో పలు సౌకర్యాలు కల్పించాలని శుక్రవారం రెవెన్యూ మంత్రి పొంగలేటి శ్రీనివాస్‌రెడ్డికి టౌన్‌షిప్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.హరి ప్రసాద్‌రావు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర సచివాలయంలో మంత్రిని కలిసి టౌన్‌షిప్‌లోని సౌకర్యాలపై చర్చించారు. టౌన్‌షిప్ ఏర్పడి దాదాపు 20 ఏండ్లు కావస్తున్నా, తమకు సౌకర్యాలు కల్పించలేదని మంత్రికి వివరించారు. షాపింగ్ కాంప్లెక్స్, కమ్యూనిటీ హాల్, హెల్త్‌సెంటర్, క్లబ్‌హౌజ్ ఏర్పాటుతోపాటు టౌన్‌షిప్ ఖాళీ ప్రాంతాల్లో మరిన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు.

‘పెనాల్టీ లేకుండా ఇంటి పన్ను చెల్లించండి’

మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 14: పెనాల్టీ లేకుండా ఇంటి పన్ను చెల్లించాలని నాగారం మున్సిపల్ కమిషనర్ రాజేందర్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటి పన్ను సకాలంలో చెల్లిస్తే 2 శాతం పెనాల్టీ భారం ఉండదన్నారు. మొదటి అర్ధభాగం జూన్ 30వరకు ఇంటి యజమానులు ఇంటిపన్ను చెల్లించాలని సూచించారు. ఫోన్‌పే, ఆన్‌లైన్ ద్వారా పన్నులు చెల్లించవచ్చని ఆయన పేర్కొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

ఖలీంను అభినందిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

మల్కాజిగిరి, జూన్ 14: యువత క్రీడల్లో రాణించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మచ్చబొల్లారానికి చెందిన షేక్ ఖలీం మలేషియాలో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో బంగారు పతకం సాధించాడు. శుక్రవారం ఎంపీ ఈటల రాజేందర్ ఖలీంను అభినందించి సత్కరించారు. జిల్లా కార్యదర్శి మాణిక్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రులకు మాజీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు

ఉప్పల్, జూన్ 14 : కేంద్ర బొగ్గుగనులు, మైనింగ్ శాఖామంత్రిగా బాధ్యతలు స్వీకరించిన జీ. కిషన్‌రెడ్డిని, హోంశాఖ సహాయమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన బండి సంజయ్‌ను ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. వారికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు.

వరదనీటి ప్రాంతాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు

దేవరయాంజాల్ శ్రీసాయి మహాలక్ష్మి రెసిడెన్సీ వద్ద ముంపు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ వెంకటగోపాల్

శామీర్‌పేట, జూన్ 14 : సహజ వరద నీటి పరీవాహక ప్రాంతాలను ఎవరైనా ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తూంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్, ఇరిగేషన్ ఏఈ ప్రశాంత్ హెచ్చరించారు. తూంకుంట మున్సిపాలిటీలోని దేవరయాంజాల్ శ్రీసాయి మహాలక్ష్మి రెసిడెన్సీ కాలనీలో వర్షాల కారణంగా ముంపునకు గురవుతున్న ప్రాంతాలను శుక్రవారం ఇరిగేషన్‌శాఖ అధికారులతో కలిసి మున్సిపల్ కమిషనర్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో ముంపు ప్రాంతాలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. నాలాలు, కాలువలు, వరద నీటి పరీవాహకాలను ఆక్రమించిన వారిపై వాల్టా చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాలువ, మేయిన్ రోడ్డుపై ఉన్న కల్వర్టు వద్ద ఆక్రమణలను గుర్తించి వెంటనే తొలగించాలని సిబ్బందికి సూచించారు. మ్యాన్‌హోల్స్ వద్ద మూతలను ఏర్పాటు చేయాలని శానిటేషన్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ సునీత, మేనేజర్ శ్రావణ్‌కుమార్, మండల సర్వేయర్ యాదగిరి, సిబ్బంది పాల్గొన్నారు.

ధరణి, ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

- మేడ్చల్ -మల్కాజిగిరి కలెక్టర్ గౌతమ్

సీసీఎల్‌ఏ కమిషనర్ నీవన్‌మిట్టల్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టర్ గౌతమ్, ఇతర అధికారులు

మేడ్చల్ కలెక్టరేట్,జూన్ 14 : జిల్లా లోని వివిధ మండలాల పరిధిలో ధరణి, ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని మేడ్చల్ –మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సీసీఎల్‌ఏ కార్యాలయం నుంచి సీసీఎల్‌ఏ కమిషనర్ నీవన్‌మిట్టల్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని తాసీల్దార్లకు సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డీఆర్‌ఓ హరిప్రియ, ఆర్‌డీఓలు, తాసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

చెరువుల సుందరీకరణకు చర్యలు : కార్పొరేటర్

హెచ్‌ఎంటీనగర్ పెద్దచెరువు సుందరీకరణ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్

ఉప్పల్, జూన్ 14 : చెరువుల సుందరీకరణకు కృషి చేస్తామని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ అన్నారు. నాచారంలోని హెచ్‌ఎంటీనగర్ పెద్దచెరువులో గుర్రపుడెక్క తొలగింపు పనులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ సందర్భంగా చేపట్టలేకపోయిన చెరువు సుందరీకరణ పనులు సత్వరం పూర్తిచేసేలా చూస్తామన్నారు. అదేవిధంగా పటేల్‌కుంట చెరువు సుందరీకరణ పనులు పూర్తిచేయడానికి ప్రణాళికలు రూపొందించామన్నారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

జలమండలి అధికారులతో కార్పొరేటర్ సమీక్ష

జలమండలి అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్, జూన్ 14 : వర్షాకాలం ఆరంభమైనందున తాగునీరు కలుషితం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జలమండలి అధికారులకు కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం ఆయన మల్లాపూర్ వార్డు కార్యాలయంలో జలమండలి డీజీఎం సతీష్, మేనేజర్ వేణుగోపాల్‌తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓల్డ్ మల్లాపూర్, బ్రహ్మపురి, అశోక్‌నగర్, నెహ్రూనగర్, బాబానగర్, చండియానగర్, సూర్యనగర్, ఐస్ ఫ్యాక్టరీ సమీపంలో, డ్రైనేజీ మురుగు కారణంగా పాడైపోయిన డ్రైనేజీ మ్యాన్‌హోల్స్‌కు తక్షణమే మరమ్మతులు చేపట్టాలన్నారు. సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి సరఫరా వివరాలు నమోదు చేయాలి

భోగారంలో సర్వే తీరును పర్యవేక్షిస్తున్న డిప్యూటీ సీఈఓ నీరజ

కీసర, జూన్ 14; ఇంటింటికి తిరిగి మిషన్ భగీరథ తాగునీటి సరఫరా వివరాలను నమోదు చేయాలని డిప్యూటీ సీఈఓ నీరజ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. కీసర మండలం భోగారంలో నిర్వహిస్తున్న మిషన్ భగీరథ సర్వే పనులను శుక్రవారం డిప్యూటీ సీఈఓ పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ సర్వేను విజయవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఎంతమందికి మిషన్ భగీరథ కింద నీళ్లు అందుతున్నాయన్న విషయాలను సేకరించాలని తెలిపారు. కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

రూ. 7.02 లక్షలకు తైబజార్ వేలం

మేడ్చల్ రూరల్, జూన్ 14: గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీశ్రీనివాస్‌రెడ్డి, కమిషనర్ రాములు అధ్వర్యంలో తైబజార్ వేలం నిర్వహించారు. డప్పు మల్లికార్జున్ రూ. 7,02,000లకు అత్యధిక పాట పాడి వేలం దక్కించుకున్నాడు. కాగా మూడు నెలల అడ్వాన్స్ చెల్లించడంతో అతడికి వర్క్ ఆర్డర్ జారీ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ ప్రకటించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రభాకర్, కౌన్సిలర్లు జైపాల్‌రెడ్డి, బాల్‌రాజ్, హేమంత్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పైలట్, డ్రైవర్ ఉద్యోగాలకు దరఖాస్తులు

మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 14 : పశు సంచార వైద్య సేవలందించే 1962 అంబులెన్స్‌లో పైలట్, డ్రైవర్ ఉద్యోగాలకు దరఖాస్తులు అహ్వానిస్తున్నట్లు సంస్థ ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ జాన్‌షాహిద్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 10వ తరగతి పాసై, 23 నుంచి 35 సంవత్సరాల లోపు వయసున్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, జీరాక్స్ సెట్‌తో ఇంటర్వ్యూకి హాజరు కావాలని తెలిపారు. పూర్తి వివరాలకు 9000001674 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

మనోవికాస కేంద్రం బాలుడు అదృశ్యం



అనురాగ్(ఫైల్)

మేడ్చల్, జూన్ 14 : మనో వికాస కేంద్రం నుంచి బాలుడు ఆదృశ్యమైన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సైదాబాద్ చిన్న పిల్లల కేంద్రం(బాలురు) నుంచి ఈనెల 13న అనురాగ్(12) అనే బాలుడిని అతడి తండ్రి గోపాల్ మేడ్చల్ పట్టణం ఉమానగర్‌లోని మనోవికాస కేంద్రంలో చేర్పించారు. అయితే శుక్రవారం ఉదయం 11 గంటలకు బాలుడు ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయాడు. ఆచూకీ లభించకపోవడంతో మనోవికాస కేంద్రం వార్డెన్ లత మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. బాలుడు 3.6 అడుగుల ఎత్తు కలిగి, బ్లూ కలర్ టీ షర్టు, బ్లూ జీన్స్ ధరించి ఉన్నాడని, హిందీ మాట్లాడుతాడని తెలిపారు.

విద్యుత్ సమస్యల్లేకుండా చర్యలు చేపట్టండి..

డీఈతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఉప్పల్, జూన్ 14 : వర్షాకాలంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి కోరారు. విద్యుత్ సమస్యలపై శుక్రవారం డీఈ సూర్యనారాయణను కాంగ్రెస్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిరంతరం విద్యుత్‌ను అందిస్తుందన్నారు. వినియోగదారులకు ఇబ్బందులు కల్గకుండా చూడాలన్నారు. ఆయన వెంట పాశికంటి నాగరాజు, గరిక సుధాకర్, శ్రీనివాస్‌రెడ్డి, విజయ్‌కుమార్, ప్రభాకర్‌రెడ్డి, బాబురావు, ధర్మేందర్‌నాయక్, ఆజీద్ పాల్గొన్నారు.

స్థల వివాదంలో ముగ్గురిపై కేసు నమోదు

పీర్జాదిగూడ, జూన్ 14: ప్లాట్ కబ్జాకు యత్నించిన ముగ్గురిపై కేసు నమోదైన సంఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పర్వతాపూర్ సాయిప్రియ నగర్‌కాలనీ రోడ్డు నెంబర్-1 సర్వే నెంబర్ 5,8,9లో ప్లాట్ నెంబర్ 12లో 200 గజాల స్థలాన్ని ఉప్పల్‌కు చెందిన బన్నాల ప్రవీణ్, సోలిపురం ముత్యంరెడ్డి 2004లో కొనుగోలు చేశారు. ఈ స్థలానికి జీపీఏ హోల్డర్‌లు అయిన సత్యనారాయణ, సుఖేందర్‌రెడ్డి సదరు ప్లాట్‌ను మరొకరికి డబుల్ రిజిస్ట్రేషన్ చేసి విక్రయించారు. ఆ తర్వాత ఈ ప్లాట్ తనదంటూ స్థానికంగా ఉంటున్న జగదీశ్వర్‌రెడ్డి కొందరు ఆదివారం హద్దురాళ్లను తీసివేసి జేసీబీతో చదును చేశారు. విషయం తెలుసుకుని అక్కడికి వెళ్లిన ముత్యంరెడ్డి, ప్రవీణ్‌పై వారు దుర్భాషలాడి బెదించడంతో వెంటనే మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. బెందిరించిన జగదీశ్వర్‌రెడ్డితోపాటు చీటింగ్‌కు పాల్పడిన ఇద్దరిపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

బీఈడీ పరీక్షా ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 14: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఈడీ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఈడీ మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫలితాలను విడుదల చేశామని చెప్పారు. ఈ ఫలితాల కోసం ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

వివిధ కోర్సుల పరీక్షా ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఫార్మసీ (పీసీఐ) ఎనిమిదో సెమిస్టర్ మెయిన్, బ్యాక్‌లాగ్ పరీక్షా ఫీజును ఈ నెల 18లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. మాస్టర్స్ డిగ్రీ ఇన్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ (ఎండీహెచ్ఎం) రెండు, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షా ఫీజును ఈ నెల 21లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించవచ్చని పేర్కొన్నారు. రూ.300 అపరాధ రుసుముతో 25 వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, జూన్ 14 : రక్తదానం ప్రాణదానంతో సమానమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నాచారంలోని ఈఎస్ఐ దవాఖానలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడిన వారవుతారని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సాయిజెన్ శేఖర్, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, గంధం నాగేశ్వర్ రావు,ఈఎస్ఐ సూపరింటెండెంట్ డాక్టర్ కమల, వైద్యులు, నాయకులు పాల్గొన్నారు.

రక్తదానం చేసేందుకు యువత ముందుకురావాలి

మేడ్చల్ : రక్తదానం చేసేందుకు యువత ముందుకురావాలని సీఎంఆర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ మురళీమోహన్‌రెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ ఆసుపత్రిలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. 30 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మురళీమోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండే యువకులు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని, ఒకరు చేసే రక్తదానం అత్యవసర పరిస్థితుల్లో మరోకరి ప్రాణం కాపాడుతుందని అన్నారు. కార్యక్రమంలో డి. వెంకటరమణ, డైరెక్టర్లు అలీబేగ్, రాజిరెడ్డి, ప్రియదర్శిని, పీఆర్ఓ దుర్గాప్రసాద్ రెడ్డి, మధు, తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతలకు పండ్లు, సర్టిఫికెట్స్ అందజేస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

సీఎంఆర్ దవాఖానలో రక్తదానం చేస్తున్న విద్యార్థులు

సర్కారు బడుల్లో చక్కటి విద్య

మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 14 : సర్కారు బడుల్లో చక్కటి విద్య అందుతుందని దమ్మాయిగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ వసుపతి ప్రణీతశ్రీకాంత్ గౌడ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని బండ్లగూడ 5వ వార్డు ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ విద్యార్థులకు దుస్తులు, పుస్తకాలను అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కొత్త సురేఖ, నాయకులు భాస్కర్‌గౌడ్, పాండు, శ్రీరాం, సాయి, లత, అశోక్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్

పీర్జాదిగూడ : చదువుతోటే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని బాలల హక్కుల నాయకుడు, ప్రేరణ బాలల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ అక్కెనపల్లి లక్ష్మణాచారి అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మేడిపల్లి కమలానగర్

విద్యార్థులకు పలకలు అందజేస్తున్న ‘ప్రేరణ’ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణాచారి

బండ్లగూడ 5వ వార్డు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలను అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రణీత, కౌన్సిలర్ సురేఖ

లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రేరణ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా పలకలు, నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.శకుంతల, ఉపాధ్యాయులు హెలినా, మాధవి, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అక్షరాభ్యాసం

మల్కాజిగిరి, జూన్ 14: మచ్చ బొల్లారం డివిజన్ గోపాల్‌నగర్‌లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం శ్రీసత్య సేవా సమితి సభ్యులు అక్షరాభ్యాం చేయించారు. విద్యార్థులకు బుక్స్, పెన్సిల్స్, పలకలు అందజేశారు. సేవా సమితి ఇన్‌చార్జి వసంతలక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు రామలింగారెడ్డి, సమిత సభ్యులు రమ, సత్యవాణి, భారతి, ఈశ్వరీదేవి, రాణి, రాజారామ్మోహన్‌రావు పాల్గొన్నారు.

పాత వాటర్‌ట్యాంక్‌ను పరిశీలించిన ఎంపీపీ

శామీర్‌పేట, జూన్ 14 : ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు ప్రతి ఇంటికి తాగునీరందించేందుకు కృషి చేస్తామని ఎంపీపీ ఎల్లూభాయిబాబు అన్నారు. శామీర్‌పేట గ్రామంలో పాత వాటర్ ట్యాంక్‌ను శుక్రవారం మిషన్ భగీరథ అధికారులతో కలిసి పరిశీలించారు. పాత వాటర్‌ట్యాంక్‌ను తొలగించి ఆ స్థానంలో కొత్త ట్యాంక్‌ను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని అధికారులు పేర్కొన్నట్లు ఎంపీపీ తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తులతో తస్మాత్ జాగ్రత్త : సీఐ

శామీర్‌పేట, జూన్ 14 : గుర్తు తెలియని వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని శామీర్‌పేట సీఐ శ్రీనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో ప్రజలకు సూచించారు. హయత్‌నగర్, శివారు పరిసరాల్లో థార్ అనే భయంకరమైన దొంగల ముఠా సంచరిస్తున్నట్లు సమాచారం ఉందన్నారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఈ దొంగల ముఠా పట్టణ, శివారు ప్రాంతాల్లో చిన్న లాడ్జీల్లో తాత్కాలికంగా ఉంటారని పేర్కొన్నారు. దొంగలు పగలు షేరింగ్ ఆటోల్లో తిరుగుతూ రెక్కీ నిర్వహించి తాళం వేసిన ఇండ్లు, గేటెడ్ కమ్యూనిటీలో నివసించే విల్లాలు, అపార్ట్‌మెంట్స్‌ను గుర్తిస్తారని పేర్కొన్నారు. రాత్రి సమయంలో డోర్ కొట్టి ఇంట్లోని వ్యక్తులపై దాడిచేసి బంగారం, నగలు ఇతర విలువైన వస్తువులు దోచుకు వెళ్తారని పేర్కొన్నారు. రాత్రి పూట ఎవరైనా తలుపు తడితే వచ్చిన వ్యక్తుల్ని కిటికిలోంచి చూసి కాలనీవాసులను అప్రమత్తం చేయాలని సీఐ సూచించారు.

56 సార్లు రక్తదానం చేసిన పారిశ్రామికవేత్త

మంత్రి